వాసు
దేవ
రావు
జె. సుబ్బలక్ష్మి
మొదటి
బహుమతి కథ
బాపు

రైలు ఏదో స్టేషన్‌లో ఆగింది.

మేము కూర్చున్న పెట్టెలోకి ఎవరో ఒక అబ్బాయి ప్రవేశించాడు. మేమున్న పెట్టెలో బోలెడు స్థలం ఉంది. అందులో మా కుటుంబంవారు తప్ప వేరెవ్వరూ లేరు

అంతలోనే మా అమ్మాయి ఉష నా దగ్గరికి వచ్చి, "చూడవే అమ్మా! ఆత నెవరో వచ్చి మన పెట్టెలోకి ఎక్కేశాడు!" అని ఫిర్యాదు చేసింది.

నేను ఆ అబ్బాయి వంక ఒకసారి చూశాను. ఆ అబ్బాయి భయం భయంగా మాకు దూరంగా

(71–వ పేజీ చూడండి)

ఒక మూలలో ఒదిగి నిల్చున్నాడు.

ఆ అబ్బాయి ముఖం అతి దీనంగా ఉంది. వాడికి పన్నెండేళ్ల వయసుంటుందేమో! మాసిపోయిన లాగు, కొంచెం చిరిగిన చొక్కా తొడుక్కున్నాడు. బాగా పెరిగిన జుట్టు ఉంగరాలు తిరిగి నుదుటి మీదా, చెవులమీదా పడుతోంది. చేతిలో ఒక సంచి ఉంది. ఇదీ ఆ అబ్బాయి వాలకం.

మాఆయన ఉష మాటలు విన్నారేమో, పేపరులో నుంచి తల పైకెత్తి,

"ఎక్కనీ ఉషా! ఇదేం మన ఇల్లు కాదుగా! స్థలం బోలెడంత ఉంది. ఎవరైనా ఎక్కి కూర్చో వచ్చు." అని ఆ అబ్బాయి వైపు తిరిగి "ఇక్కడ వచ్చి కూర్చో బాబూ!" అన్నారు.

ఆ అబ్బాయి భయం భయంగానే వచ్చి ఒక బెంచీమీద కూర్చున్నాడు.

రైలు కూతపెట్టి స్టేషన్‌ను వదిలింది.

అంతవరకూ ప్రతి స్టేషనులోనూ రైలు ఆగంగానే పరుగెత్తుకువెళ్ళి తలుపుకు అడ్డంగా చేతులుపెట్టి నిల్చుని వచ్చేవాళ్ళందరికీ 'స్థలంలేదు, స్థలంలేదు' అని చెబుతూ అందర్నీ పంపించేసిన ఉషకు ఇది చూసి అవమానం జరిగినట్లనిపించిందేమో మౌనంగా నిల్చుండిపోయింది.

ఆయన మళ్ళీ పేపరు చదవడంలో మునిగి పోయారు.

నేను ఆ అబ్బాయికేసే చూస్తూ ఉండి పోయాను. తక్కిన పిల్ల లిద్దరూ కిటికీలోంచి బయటికి చూస్తూ కూర్చున్నారు. రైలు పొగలు గక్కుతూ వేగంగా పరుగెడుతోంది.

ఉష మళ్ళీ నా చేతులు పట్టుకుని "ఇప్పుడొచ్చేది ఏ స్టేషనమ్మా ?" అని అడిగింది.

నేను మాట్లాడకుండా ఆయన్ని అడగమన్నట్టు సంజ్ఞ చేశాను. ఉష వెళ్ళి వాళ్ళ నాన్న గారిని అడిగింది. ఆయన "ఎన్నో స్టేషన్లు వస్తుంటాయి ఉషా. అన్నిటికీ బోర్డులుంటాయిగా నువ్వే చదువుకో." అనేసి మళ్ళీ చదువుకో సాగారు.

ఉష మళ్ళీ, టెలిగ్రాఫ్ స్తంభాలను లెక్కపెట్టుకుంటున్న వాసు దగ్గరికి వెళ్ళి అడిగింది. వాడు 'తొంభైనాలుగు' అంటూ దాని తలమీద మొట్టికాయ వేశాడు. తను శ్రద్ధగా లెక్కపెడుతుంటే ఇది మధ్యలో వచ్చి లెక్క పాడుచేస్తోందే అని వాడికి కోపం. ఉష వాడి చేతిమీద గిల్లి, ఏడుస్తూ తలుపు దగ్గరకు వెళ్ళి నిల్చుంది. రెండోవాడు రవి వెనక్కి వెళుతున్న చెట్లను లెక్కపెడుతున్నాడు.

ఆ అబ్బాయి దృష్టంతా ఉషమీదే ఉంది. బహుశా దాని చేష్టలు వాణ్ణలా ముగ్ధుణ్ణిగా చేశాయేమో!

రైలు మరొక స్టేషన్లో ఆగంగానే ఉష మళ్ళీ తన పని మొదలెట్టింది. ఆ అబ్బాయి కూడా లేచి తలుపు దగ్గరికి వెళ్ళాడు. దిగబోతున్నవాడితో "నువ్వు ఇక్కడే దిగాలా ?" అని అడిగింది ఉష.

"లేదు. ఇంకా చాలా దూరం పోవాలి" అన్నాడా అబ్బాయి.

"మరి యిప్పుడే దిగుతున్నా వెందుకు ? లోపలికి రా. నే నేనున్నా నిన్ను దిగిపొమ్మన్నానా ఏమిటి ?'

వాసుదేవరావు

(13-వ పేజీ తరువాయి)

అంది ఉష. అప్పుడే ఆ అబ్బాయితో స్నేహం చేసేసుకుంది.

"మరి ఇందాక వద్దన్నావుగా !" అంటూ ఆ అబ్బాయి మళ్ళీ తన స్థానంలోకి వచ్చాడు. కాని కూచోవడానికి వా డెందుకో సందేహిస్తున్నట్లనిపించింది. చిత్తరువులా చూస్తూ నిలబడే ఉన్నాడు. ఉష వచ్చి వాణ్ణి కూర్చోబెట్టింది.

ఆ అబ్బాయివంకే తదేకంగా చూస్తూంటే నా మనసు గతంలోకి వెళ్ళిపోయింది.

* * *

నా కప్పుడు పదేళ్ల వయస్సు. అప్పుడు ఇదే వయస్సుగల వాసు అనే అబ్బాయి మా పక్కింట్లో ఉండేవాడు. వాసు వాళ్ల తల్లిదండ్రులకు ఏకైక

తండ్రి:– గోపీ! ఏం చేస్తున్నావురా?

గోపీ:- (వీథిలోంచి) ఈగోడ మీద కాగితములు అంటించరాదు" అని కాగితంమీద రాసి అంటిస్తున్నా నాన్నా!

నాగం వెంకట గోపాలరావు (బందరు)

పుత్రుడు. అచ్చు ఈ అబ్బాయిలాగే ఉండేవాడు. కాని వీడంత పిరికివాడు కాడు. చాలా ధైర్యవంతుడు. స్కూల్లో ఫస్టుమార్కు లొచ్చేవి. ఆటల్లో కూడా అతనే ముందు. అతనివెంట ఎప్పుడూ అయిదారుగురు మిత్రులు తప్పకుండా ఉండేవాళ్ళు. తన మిత్రబృందంతో రోజూ ఎవరి తోటలోకో దూరి, పళ్ళు దొంగిలించి తినడం అతనికి సరదా. రోజూ వాళ్ళింటికి ఎవరో ఒకరు వచ్చి వాసుమీద ఫిర్యాదులు చెప్పడం వాళ్ల నాన్న తిట్టడం, వాళ్ళమ్మ ఏడవటం పరిపాటి అయి పోయింది.

నేను వాసూ వాళ్ళమ్మతో జడవేయించుకోవడానికోసం రోజూ వాళ్ళింటికి వెళ్ళేదాన్ని. మా అమ్మకు నా జుత్తు చూస్తేనే చిరాకు. నా పొడుగాటి జుత్తును మా అమ్మ దువ్వుతుంటే నాకు చాలా నొప్పి కలిగేది. ఏడిచేదాన్ని. వాసూవాళ్ళమ్మ ఇదిచూసి, నాకు తనే జడేస్తానని చెప్పింది. రెండు మూడు రోజులు మా ఇంటికే వచ్చి వేసింది కూడా. ఆవిడ నాకు కథలూ, తమాషా కబుర్లూ చెబుతూ నా తల చిక్కు తీసేది. నాకా కథల ధ్యానలో అసలు నొప్పే తెలిసేదికాదు. అమ్మది అదోరకమైన స్వభావం. నేను వాసూ వాళ్ళమ్మతో జడ వేయించుకోవడం తన కిష్టమే అయినా, నేను ఆవిడతో వేయించుకునేటప్పుడు ఏడవనని కోపమేమో. ఆవిడ మాటలు వినడానికి నేను చాలా ఆసక్తిగా ఉంటానని కూడా కోపం. అదీగాక ఆవిడ తనకు 'అలా చేయకూడదు, ఇలా చేయాలి' అని బుద్ధి మాటలు చెప్పడం కూడా మా అమ్మకు సరిపడలేదు. "మా పిల్లను నేను ఏమన్నా చేసుకుంటాను. మీరెవ రడగడానికి ?" అని మండిపడి ఆవిడను పంపేసింది.

ఒకరోజు మా అమ్మ మంచినీళ్ళు మోసుకొస్తుండగా కాలుజారి పడబోతే, అటువైపుగా వెళ్తున్న వాసు పరుగెత్తుకొచ్చి బిందె అందుకుని అమ్మను పడకుండా పట్టుకున్నాడు. బిందె తనే మోసుకొచ్చి మా యింట్లో దింపాడు. అప్పటి నుంచి వాసు అంటే మా అమ్మకు చాలా అపేక్ష కలిగింది. ఈ అదను చూసుకుని వాసూ వాళ్ళమ్మ మళ్ళీ నాకు తమ ఇంటికే పిలిచి జడ వేయడం ప్రారంభించింది. కాని నేను జడ వేయించుకునేందు కెళ్ళినప్పుడు వాసు ఇంట్లో ఉన్నాడంటే ఇహ నన్ను ఏడిపించుకు తినేవాడు. స్కూల్లో జరిగిన సంగతంతా గుర్తు చేస్తూ, నేను పాఠం అప్పజెప్పకుండా వచ్చేశాననీ, నేనో తెలివితక్కువ దద్దమ్మననీ, మొద్దు ననీ ఇలా ఏన్నో మాటలు అనేవాడు. నాకు అతని మాటలు విని ఒళ్ళు మండిపోతున్నా, నేను పాఠం అప్పజెప్పని సంగతి మా అమ్మ కెక్కడ చెప్పేస్తాడో నన్న భయం కొద్దీ ఊరికే ఉండేదాన్ని.

అప్పుడు వాళ్ళమ్మ కోప్పడేది. "ఊరుకోరా వెధవా. దానికేం ఆడపిల్ల! నీలా చదువుకుని అది ఉద్యోగం చెయ్యాలా, ఊళ్లేలాలా ? పెళ్లవంగానే అత్తవారింటికి వెళ్ళిపోతుంది. నీలాంటి మగాడెవరో దానికోసం పుట్టేఉంటాడులే! నువ్వేం దాన్ని ఆక్షేపించక్కర్లేదు." అని.

మా ఇంట్లో ఏం ఫలహారాలు చేసినా వాసుకు కూడా పెట్టేవాళ్ళు. వాసూ వాళ్ళింట్లో నాకూ అలాగే. నేను మా అమ్మతో ఉక్రోషంకొద్దీ "వాడికెందుకు పెట్టాలి ?" అని అంటే వాసు కూడా వాళ్ళమ్మతో అలాగే అనేవాడు. మా అమ్మా, వాసూ వాళ్లమ్మా ఇద్దరూ చేరారంటే ఇహ మా గురించే సాగేవి కబుర్లు. కాని మా అమ్మ మాత్రం నాలుగు రోజుల కొకసారి ఏదో ఒక కారణంగా ఆవిడతో పేచీ పెట్టుకునేది. ఆవిడ మారు మాట్లాడకుండా వెళ్ళిపోయేది. ఒకటి, రెండు రోజులు గడిచాక మళ్ళీ వచ్చేది. మళ్ళీ మామూలుగా కబుర్లు చెప్పుకునేవా ళ్ళిద్దరూ.

* * *

ఆయన పేపరు చదువుకోవడం అయిపోయింది. మా అబ్బాయి వాసు టెలిగ్రాఫ్ స్తంభాలను లెక్కపెట్టలేక విసుగెత్తి ఊరికే కూర్చుండిపోయాడు. వాడికి ఆ పేరు పెట్టింది నా బలవంతం వల్లనే. ఆయనకు నచ్చకపోయినా, నేనే పట్టుబట్టి పెట్టించానాపేరు. ఇంక రెండోవాడికీ, మూడోదానికీ ఆయన ఇష్టప్రకారమే పేర్లు పెట్టాం రవి, ఉష అని. రవి చెట్లు లెక్కపెట్టడం ముగించి, అటూ యిటూ ఉన్న పంట పొలాలను చూస్తూ వాళ్ల నాన్నగారిని ఏవేవో ప్రశ్న లడుగుతూ కూర్చున్నాడు. ఆయన కూడా వాటికి ఓపిగ్గా సమాధానం చెబుతున్నారు. ఉష ఆ అబ్బాయితో కబుర్లు చెబుతోంది. ఆ అబ్బాయి కూడా దానికి గమ్మత్తయిన కథలు చెబుతూ నవ్విస్తున్నాడు. నేను వాళ్లనే చూస్తూ మధ్య మధ్యలో ఆయనవైపు

వాసుదేవరావు

చూస్తూ కూచున్నాను. ఆయన పేపరు చదువుకోవడం అయిపోయిన తరువాత నాకు అదేపనిగా ఆ అబ్బాయినే చూడటం సాధ్యపడటంలేదు. 'ఇదేమిటి ? పిచ్చిదానిలా అలా చూస్తావేం ?' అంటారేమోనని భయం.

అంతలోనే పిల్లలు 'ఆకలి .... ఆకలి' అని గోల పెట్టసాగారు. ఆయన ఆ అబ్బాయితో ఏదో మాట్లాడుతున్నారు. నేను టిఫిన్ క్యారియర్ తెరుస్తూ ఉండగానే ఆ అబ్బాయి లేచి తన స్థలంలోకి వెళ్లిపోవడానికి ప్రయత్నించాడు. కాని ఆయన వాడి చేయి పట్టుకుని బలవంతంగా కూర్చోబెట్టుకొని "ఎక్కడిదాకా వెళ్తున్నావు బాబూ ?" అని అడిగారు.

ఆ అబ్బాయి సిగ్గుతో తల వంచుకుని "కాకినాడ" అన్నాడు.

"అయితే మాది బెజవాడే. నువ్వు ఇవ్వాళ మా యింట్లో ఉండి, రేపు కాకినాడ వెళ్ళు" అన్నారు ఆయన.

"కాకినాడలో ఎవరున్నారు ?" అనడిగాను నేను.

"మా మామయ్య" అన్నాడు.

"మరి మీ తల్లిదండ్రులు ఎక్కడున్నారు?" నా ప్రశ్నకు జవాబు చెప్పలేదా అబ్బాయి. దుఃఖంతో వాడి గొంతు పూడిపోయి మాటలు రాలేదు. ఆయన మాట మార్చుతూ "దాని మాటలకేం గానీ, నీపేరేమిటబ్బాయ్ ?" అని ప్రశ్నించారు.

ఆ అబ్బాయి గొంతు సవరించుకుని "చంద్రశేఖరం" అన్నాడు.

నా చేతులు వణికి టిఫిన్ క్యారియర్ చెయ్యి జారింది. అది క్రింద పడేలోగానే గభాలున లేచి వచ్చి దా న్నందుకున్నాడు చంద్రశేఖరం.

.... ఆ, వాసు కూడా మా అమ్మ తెస్తున్న బిందె నిలాగే అందుకున్నాడు .... మళ్లీ నామనసు గతాన్ని జ్ఞప్తికి తెచ్చుకో నారంభించింది.

వాసు కాలేజీలో చేరడానికి పట్నం వెళ్ళుతుంటే నాకు తెలియకుండానే ఏడుపు వచ్చేసింది. మళ్లీ అతను సెలవల్లో ఇంటికి వచ్చినప్పుడు చాలా పెద్దవా డయిపోయినట్లు కనిపించాడు. తెల్లని ప్యాంటు, బుష్‌కోటు ధరించి నా ముందు నిలబడినప్పుడు నాకు సిగ్గు ముంచుకొచ్చి ఇంట్లోకి పారిపోయి దాక్కున్నాను.

ఆరోజు సాయంకాలం వాసూవాళ్లమ్మ వచ్చి నన్ను వాళ్లింటికి తీసుకెళ్లి "ఏం ? వాసు పెద్దవాడిలా కనుపించాడా నీకు ?" అని అడుగుతూ ఉండగానే వాసు అక్కడికి వచ్చి "ఆమే ఇప్పుడు ఒకరిని చూసి సిగ్గుపడేంత పెద్దదయిపోయింది. కదమ్మా ?" అన్నాడు. నేను యిక అక్కడ నిల్చోలేక ఇంటికి పరుగెత్తు కొచ్చేశాను. ఇహ మళ్లీ అతని కెదురుగా నిలబడి మాట్లాడలేదు నేను. వాసు కాలేజీ కెళ్లేవాడు. మళ్లీ సెలవల్లో వచ్చేవాడు. మా ఇంటికి వచ్చి మా అమ్మతో పిచ్చాపాటీ మాట్లాడేవాడు. అతను మా యింటికి రాంగానే నేను వెళ్లి వాళ్లింట్లో కూచునేదాన్ని. మా అమ్మ "ఆ అబ్బాయి వస్తే ఎందుకలా పారిపోతా వమ్మాయ్ ? ఇప్పుడు నువ్వేమంత పెద్దదాని వయిపోయావని ?" అనేది. కాని నాకు





PAKCO ప్యాక్కో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :

Grams: LAMP **K. S. SHIVJI & CO,** (Estd 1903)

Phone: 22017 పోస్టుబాక్స్ నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

ఆహార లోటువల్ల మీరు నీరసించిపోతున్నారా ?

ఆల్బో-సాంగ్ సేవించండి

దివ్యమైనది మరియు సామాన్య పోషక ఆహారమును పొదుపుగాను వైజ్ఞానికంగాను బలపరచును.

టీ, కాఫీ, పాలు, గంజి, పళ్ల రసం మొదలైనవాటితో కలిపితే ప్రీతైన రుచిగలది. ఆల్బో-సాంగ్, శిశువులకు, ఎదిగే పిల్లలకు, చంటి బిడ్డ-తల్లులకు, మెదడునుపయోగించే పనివారికి, వృద్ధులకు, బలహీనతకు, రక్తహీనతకు మరియు రోగ విముక్తులై కోలుకుంటున్న వారికి, దివ్యమైనబలవర్ధక ఆహారము.



పౌడర్‌గాను, బిళ్లలుగాను దొరుకు చున్నది.

జె. అండ్ జె. డిషేన్

హైదరాబాద్

మాత్రం అతన్ని చూడంగానే సిగ్గు ముంచుకొచ్చేసేది.

* * *

ఏమిటి లలితా ? ఎందుకలా ఉన్నావ్ ? ఒంట్లో బావుండలేదా ?" నా వాలకం చూసి గాభరాగా అడిగారు ఆయన.

నేనేం సమాధానం చెప్పను? నిజంగా చూస్తే నా ఒంట్లో ఏమీ లేదు. కులాసాగానే వున్నాను. కాని ఈ సంగతి ఆయనతో ఎలా చెప్పేది? అందుకని చిన్న అబద్ధమాడేను.

"కడుపులో నెప్పిగా ఉందండీ !" అని.

"అయితే ఈ చద్దిపూరీలు తినకు" అన్నారు ఆయన.

"మరింకేం తినను ? మట్టి తినమంటారా?" అని అడిగాను. కారణం లేకుండానే నా కాయన మీద కోపం వచ్చింది.

"కాస్సేపాగు. నీ కది దొరకాలంటే ఏదైనా స్టేషన్ రావాలి. ఈ పరుగెడుతున్న రైల్లో నీకు మట్టెక్కడ దొరుకుతుందీ ?" అని పకపక నవ్వారు.

చంద్రశేఖరం పిల్లలతో కూచుని వద్దు వద్దంటూనే టిఫిన్ ఆరగిస్తున్నాడు. ఆకలి వాడి మొహమాటంను దూరంగా నెట్టేసింది. నాకు వాడి ఆకలి చూసి జాలేసిందో ఏమో చెప్పలేను. అయిదారు పూరీలు వాడి ఇస్తట్లో వేసేశాను. నేనలా పరధ్యానంగా పూరీలు వడ్డించడం ఆయన గమనించారేమో, "లలితా జాగ్రత్త ! మళ్లీ నీ కడుపునొప్పి ఆ అబ్బాయికి ట్రాన్స్ఫర్ అయిపోగలదు !" అన్నారు.

నేను మాట్లాడకుండా వచ్చి ఖాళీగా ఉన్న బెంచీ మీద పడుకున్నాను.

వాసు దగ్గరికి వచ్చి "ఎందుకమ్మా పడుకున్నావు ?" అనడిగాడు. నేను పలకలేదు.

"చంద్రశేఖరం, నీకు పేకాట వచ్చా ?" అని అడుగుతూ పేకముక్కలు తీసి కలపసాగారు ఆయన.

రవి నా దగ్గరకు వచ్చి "అమ్మా ! నువ్వు కూడా వస్తావా పేకాటకి ?" అని అడిగాడు. నేను అప్పుడు కూడా మౌనంగానే ఉన్నాను.

ఉష ఒక దుప్పటి తీసుకొచ్చి నాకు కప్పింది.

వాళ్లు ఆట మొదలుపెడుతూండగా వాసు మళ్లీ అన్నాడు. "ఉండండి నాన్నా, అమ్మకూడా వస్తుందేమో !"

"అదిప్పుడు రాదులే. దాని మనసు సరైన స్థితిలో లేదిప్పుడు. కడుపునొప్పి కూడాను. ఇహ ఇంకేం వస్తుందీ ?" అని నవ్వుతూ పేకముక్కలు పంచసాగా రాయన. వాసు, చంద్రశేఖరం ఒక జట్టు, ఆయన రవీ మరొక జట్టుగా ఆట మొదలెట్టారు.

నేను దుప్పటిని తలనిండా కప్పుకుని పడుకున్నాను. రైలు చక్రాలు లయబద్ధంగా చప్పుడు చేస్తున్నాయి. 'అవును ! ఆయన చెప్పినమాట నిజమే. ఇప్పుడు నా మనసు నిజంగా సరైన స్థితిలో లేదు. అది మళ్లీ గతంలోకి చొచ్చుకుపోయి వెనకటి సంఘటనలను పైకి తవ్వుతోంది......

చంద్రశేఖరం—ఇది వాసు నాన్నగారి పేరు. నేను స్కూల్ ఫైనల్‌లో ఉన్నప్పుడు ఆయనకు ట్రాన్స్

ఖర్ అయింది. వాళ్ళు ఊరికి బయలుదేరేరోజు వాళ్ళను మా యింటికి భోజనానికి పిలిచారు. మా నాన్నగారూ, చంద్రశేఖరంగారూ మాట్లాడుకోవడం ఆరోజే చూశాను నేను. ఇదివర కెప్పుడూ వాళ్ళలా మాట్లాడుకోలేదు. నన్ను మాత్రం ఆయన అప్పుడప్పుడు పలకరిస్తూ ఉండేవారు. కాని ఆయనంటే నాకు చాలా భయం. ఎందుకంటే వాసుకు ఆయన విధించే శిక్ష చూశాను కాబట్టి.

వాళ్ళందరూ బయలుదేరేందుకూ కొంచెం ముందుగా వాసూ వాళ్ళమ్మ నన్ను పిలిచి జడేసింది. తన పెట్టెలోనుంచి ఒక చీర తీసి తనే కట్టింది నాకు. తరువాత తన భర్తను పిలిచి నన్ను చూపించి "ఎలా ఉందండీ ?" అని అడిగింది. ఆయన వాత్సల్యంతో నా తల నిమురుతూ "సాక్షాత్తు లక్ష్మీదేవిలా ఉంది" అన్నారు. అప్పుడు ఆయనంటే నాకు భయం పోయింది. తరువాత వాసూ వాళ్ళమ్మా నన్ను చెయ్యి పట్టుకుని మా యింటికి తీసుకెళ్ళింది. మా యింట్లోకి వెళ్ళగానే నాకు చాలా సిగ్గేసింది.

"అదేమిటమ్మాయ్ ? వాళ్ళింట్లో ఉన్నప్పుడు లేని సిగ్గు మనింట్లోకి రాంగానే ఎక్కడనుంచి వచ్చిందీ ? తల పైకెత్తు" అంది అమ్మ.

నేను తల కొంచెం పైకెత్తి అమ్మవంక చూశాను. వెంటనే నా తల క్రిందికి వాలిపోయింది. అమ్మ వెనక నిలబడి నవ్వుతున్నాడు వాసు!

ఎంత వెనకగా నిలబడినా అమ్మకంటె పొడుగ్గా ఉన్నాడు కాబట్టి ఇట్టే కనిపించాడు. సూటు వేసుకొని ఉన్నాడు. నవ్వుతూఉంటే అతని బుగ్గన చిన్న సొట్ట పడుతోంది. కోటేరులాంటి ముక్కు, మెరిసే కళ్ళు, నుదుటిమీద నాట్యమాడుతున్న ఉంగరాల జుట్టు. వాసు చాలా అందమైనవాడు...

దుప్పటి తొలగించి చంద్రశేఖరం వైపు చూశాను. వాడి జుట్టుకు తైల సంస్కారం లేదు. అది దువ్వెన మొహం చూసి ఎన్నాళ్ళయిందో అన్నట్టుగా చక్కగా ఉంగరాలు తిరిగి, గాలికి అటూ యిటూ కదులుతూ వాడి ఫాలభాగంమీద పడుతోంది. చంద్రశేఖరం ఒకచేతిలో పేక ముక్కలు పట్టుకుని మరొకచేత్తో జుట్టును పైకి తోసుకుంటున్నాడు. మళ్ళీ చెక్కిట చెయ్యి ఆనించి ఆలోచనామగ్ను డవుతున్నాడు. మా వాసు చిలిపిగా తన ముక్కలను దొంగతనంగా చూడబోతే ముక్కలను కనపడకుండా దాచుకుని, వాసు వైపు కొరకొరా చూస్తున్నాడు. అవే చూపులు! ఆ వాసు కూడా ఇలాగే చూసేవాడు. నేను మళ్ళీ ముసుగెట్టుకున్నాను. నా ఆలోచనా చక్రం మళ్ళీ తిరగసాగింది. .... వాసూవాళ్ళు మదరాసు వెళ్ళిపోయారు. నా స్మృతిపథంలో వాసు ఒక్కడే నిలిచిపోయాడు. వాళ్ళమ్మను మరవగలిగాను. చంద్రశేఖరంగార్నయితే అసలు తల్చుకోనైనా లేదు.

మునుపు వాసు సైకిలుమీద వచ్చి క్రిందికి దిగకుండానే, తలుపులను తోసుకొని లోపలికి వెళ్ళేవాడు. అతను సైకిలు బెల్లు మ్రోగిస్తూ ఉంటే నా గుండెలు అమిత వేగంగా కొట్టుకునేవి.

ఇది తెలుసుకున్న నా స్నేహితురాలు శారద ఊరికే వేధించేది. "నీ వాసు బి. ఏ. పాసయిపోయాడా ?" అని.

"నా వాసు ఎవరే ?" అనడిగాను నేను.

"ఓయబ్బో ! ఏమీ ఎరగనట్టు! అతనేనే .... పోనీలే పూర్తిపేరు చెబుతా. మిస్టర్ వాసుదేవరావు. ఇప్పుడు తెలిసిందా ?" అంది చిలిపిగా.

"అతను నా వాసు ఎందుకవుతాడూ ?" నేను లేని ధైర్యం తెచ్చుకుని అడిగాను.

"కాకపోతే నా వాసు అవుతాడా ?" కళ్ళు చిట్లించి కొంటెగా నవ్వింది శారద.

నా మనసు అల్లకల్లోల మయింది. నేను వణికిపోయాను. "అవునా ? ఇది నిజమేనా ?" అనిపించింది. "ఛీ ! నీకు సిగ్గులేదూ ?" అని అడుగుదా మనుకున్నాను కాని మాట నోట్లోనే ఆగిపోయింది.

"ఎందుకలా కంగారుపడతావ్ ? నేను ఉన్న విషయం చెప్పానుకాని లేనిపోనిది కల్పించి చెప్పలేదుగా" అంది.

నేను మరేం మాట్లాడలేదు.

*   *   •

నాకు పెళ్ళీడొచ్చిందని చదువు మానిపించేశారు. మా నాన్నగారు.

ఒకరోజు పిడుగులాంటి (నాకు మట్టుకు) వార్త వచ్చింది. వాసుకు పెళ్ళిట ! మే మందరమూ తప్పకుండా రావాలిట !

మా అమ్మ, నాన్న ఇద్దరికీ చాలా కోపం వచ్చింది. 'వీళ్ళేం మనుష్యులా' అని.

నాకు మాత్రం కోపం రాలేదు. నా మనసంతా శూన్య మయిపోయింది.

"ఇకనైనా ఏమైనా సంబంధా లున్నాయేమో కనుక్కోండి. ఊరికే ఇంట్లోనే కూర్చునిఉంటే పెళ్ళికొడుకులు మన గుమ్మంలోకొచ్చి దిగుతా రనుకున్నారా ?" అంది అమ్మ.

"అదికాదు .... ఆ చంద్రశేఖరంగారు ...." అని నసిగారు నాన్నగారు.

"ఏడికాడులెండి ......"

"మీ పార్వతమ్మగారు .... ?"

"మా పార్వతమ్మేమిటి ? ఆవి డెవరో—నే నెవరో ! నమ్మకున్నందుకు బాగా శాస్తి అయిందిగా. అన్యాయంగా అమ్మాయి చదువు పాడు చేశారు. ఆ వాసుగాడేమో లక్షణంగా పెళ్ళికొడుకయ్యాడు. ఛీ! ఏంమనుషులు? ఎంత పొగరుఆవిడకి!"

"అబ్బబ్బ ! ఎందుకే నీకింత కోపం ?"

"అవును నేనేగా అందరికీ చెడ్డదాన్ని. మీరు చాలా మంచివారు. పెళ్ళికి వెళ్ళి కానుకలు సమర్పించి రండి, అంత ఆపేక్షగా ఉంటే." అని మా అమ్మ నాన్నగారిమీద మండిపడింది.

ఎవరి మనసూ సరిగ్గాలేక మా ఇంట్లో ఎవరూ భోజనం చేయలేదారోజు.

ఆ మర్నాడే నా ఫోటో ఒకటి తీసుకుని వరాన్వేషణకు బయలుదేరారు మా నాన్నగారు. ఇంట్లో మా అమ్మ పెట్టే బాధలను భరించలేకపోయాను. నన్ను ఊరికే కోప్పడేది. మళ్ళీ అంతలోకే నన్ను తన గుండెల కదుముకుని ఏడిచేది.

"లలితా ! ఎక్కడున్నాడమ్మా నీ మొగుడు ?"

"ఎవరమ్మా ?"

"పాపం బుల్లిపాపవి. ఏమీ ఎరగవుకదూ ?"

"ఏమిటమ్మా నువ్వనేది ?" నాకు మా అమ్మ మాటలు అర్థంకాక తెల్లబోయి అడిగాను.

చర్మ, సుఖ వ్యాధులకు
ప్రత్యేక చికిత్స

కవిరాజ
డా॥ జి. బాలకృష్ణమూర్తి, R.H.M.B.
S/o గాంగేయుల సుబ్బన్నశాస్త్రి,
B.A.B.Ed
శ్రీ ధన్వంతరీ ఆయుర్వేద సదనము, ఇంజరం.
బ్రాంచి : మండవిల్లివారి వీధి, కాకినాడ.

"హోమియోపతి గైడు"
(తెలుగులో)
గ్రంథకర్త : లంక లక్ష్మీనరసింహారావు బి.ఏ.,
రమారమి 500 పేజీలు వెల రు 6-50నయాపైసలు
హోమియో పరీక్షలకు హాజరు కానున్న వారికి మిక్కిలి ఉపయోగపడును.
కాపీలకు :
ఎల్. సూర్యనారాయణరావు, బి.ఏ.,
రామారావుపేట, కాకినాడ.

విషపు కోతగాయములు

జామ్-బక్ తో
త్వరితంగా మానును

కోతలు, పగుళ్లు, కీటక కాటులను. త్వరితంగా నివారించును . . . కాళ్ల వాపులు, వ్రణములు, కాలిన పుండ్లు, విషగాయములను త్వరితగా మాన్పును . . . చర్మ గజ్జిని నిర్మూలించును. ఏబాధ కైనను జామ్-బక్ వాడ వచ్చును. ఇది చర్మవాపులకు నానావిధ మూలికా ఔషధము. దీనిలో జంతు క్రొవ్వులు, నూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.

Zam-Buk
జామ్-బక్
మూలికా బామ్



ఇది మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును.
సి. ఇ. పుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి.
సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ,
౩౯, సైనప్పనాయక వీధి, మద్రాసు-౧

దీపావళి శుభాకాంక్షలు

ఆంధ్ర ప్రజానీకానికి — మా ఖాతాదార్లకు ఒక శుభవార్త.

మీకు యింకా అధిక సేవచేయడానికి - సువిశాలమైన రమణీయాలంకరణలతో నూతన షో రూమును (బాటా కంపెనీ ఎదుట) క్రొత్త భవంతిలో 'దీపావళి' నుండి తెరుచుచున్నామని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

ఫేషన్సు సెంటర్

మెయిన్ రోడ్డు - కాకినాడ. ఫోను నెం. 282.

"ఆల్విటోన్‌నే శిఫారసు చేస్తున్నది ఎందుచేతనంటే...,

అది సుఖనిద్రనూ అధిక శక్తినీ కలిగిస్తుంది.
దినమంతా శ్రమించిన ఆయాసం పరిహరించి హాయినిస్తుంది"

- తేలికగల ఏకసమ కణాలు
- అడుగున గసి నిలవక శీఘ్రంగా కరుగుతుంది
- ఎప్పటికంటె అధిక ప్రమాణం కలదు
- ఎప్పటికంటె బాగుపరచబడ్డ శ్రేష్ఠత కలది.

ఆల్విటోన్

భారతదేశపు ప్రియకర ఆహార పానీయం
అత్యంత ఆరోగ్య పద్ధతిని
అత్యాధునిక యంత్రపరికరాలతో తయారైనది.

తయారీకః
ఆల్విటోన్ ల్యాబొరేటరీస్, మదరాసు-18.

వాసుదేవరావు

"ఏమిటా ? నా బొంద! నువ్వు మొగపిల్లవాడిగానైనా పుట్టివుండవలసింది లలితా! అప్పుడు, నేనుకూడా నా తడాఖా చూపించేదాన్ని. మొగపిల్లల్ని కన్నవాళ్ల కెంత గర్వం ? హుం! ఇప్పుడు ఏమనుకుని ఏం లాభంలే" అంది.

"ఎవరికమ్మా గర్వం?"

"చాలు వూరుకోవే. ఏమీ ఎరగనట్టు వేషాలెయ్యకు !" అని కసురుకునేటప్పటికి నేను ఊరికే ఉండిపోయాను.

ఇహ అప్పటినుంచి నాకు పది పదిహేను రోజులకొకసారి పెళ్లిచూపులకని వచ్చేవాళ్ల ముందు తల వంచుకు కూర్చోవడం, నా పేరు చెప్పడం ఇదే పని. నాకు విసుగెత్తిపోయింది.

"లలితా ! నువ్వు నా కడుపున చెడబుట్టావు. వచ్చినవాళ్లందరూ అలా వెళ్లిపోతున్నా రేమిటే ? ఇంతకీ నిన్ననాల్సిం దేముందిలే. అంతా నా ఖర్మ!", అని తల బాదుకునేది అమ్మ.

"అమ్మా, నీకు తప్పకుండా పిచ్చెక్కుతుంది" అన్నాను ఒకరోజు. రానురాను ఆమె ధోరణి మారిపోయింది.

"పోనీలే. నాకు పిచ్చెక్కితే ఎక్కనీ. పిచ్చిదాని కూతురనైనా నీకు దబ్బున వరుడు దొరికితే అంతే చాలు" అంది అమ్మ.

మూడేళ్ళు నన్నో బొమ్మకింద జేసి, వచ్చినవాళ్లందరిముందూ ప్రదర్శించారు మావాళ్ళు. చివరి కెలాగయితేనేం ఈయన నన్ను పెళ్ళాడారు.

* * *

"టికెట్ .... టికెట్ ప్లీజ్" టికెట్ కలెక్టర్ వచ్చాడు. నేను లేచి కూర్చున్నాను. చంద్రశేఖరం గాభరాగా లేచి తలుపు దగ్గరికి పరుగెత్తాడు. ఆయన "ఎందు కలా పరుగెత్తుతున్నావ్ చంద్రశేఖరం ?" అని అడుగుతూ ఉండగానే చెక్కింగ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖరాన్ని పట్టుకున్నాడు.

వాడి అవస్థను చూచిన నాకు చెప్పలేనంత జాలేసింది. కాని నేనేం చెయ్యగలను ? నిస్సహాయంగా చూస్తూ కూర్చున్నాను. మా ఆయన నా ముఖంవైపొకసారి చూసి, గబుక్కున లేచారు. టికెట్‌కలెక్టర్ దగ్గరకెళ్లి డబ్బు తను కడతాననీ, ఆ అబ్బాయిని వదిలేయమనీ చెప్పి, పర్సులోంచి డబ్బు తీసిచ్చారు.

నేను చంద్రశేఖరంవైపు జాలిగా చూశాను. వాడు ఏడుస్తున్నాడు.

నా మనసు మా ఆయనపట్ల కృతజ్ఞతాభావంతో నిండిపోయింది. అలాగే ఆయనవైపొకసారి చూశాను. ఆయన చంద్రశేఖరాన్ని సమాధాన పరుస్తున్నారు.

పిల్లలు ఇదేమీ అర్థంకాక నోరు తెరుచుకుని చూస్తున్నారు.

టికెట్ కలెక్టర్ రసీదు వ్రాస్తూ చంద్రశేఖరాన్ని "నీపే రేమిటబ్బాయ్ ?" అని ప్రశ్నించాడు.

చంద్రశేఖరం ఏడుస్తూనే చెప్పాడు తనపేరు.

టికెట్ కలెక్టర్ వెళ్లిపోయిన తరువాత మా ఆయన చంద్రశేఖరాన్ని అడిగారు. "మీ నాన్నగారి పేరేమిటబ్బాయ్ ?" అని.

వాడు వచ్చే దుఃఖా న్నాపుకుంటూ అన్నాడు "వాసుదేవరావు." ★